# డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## మానవ హక్కుల విద్యా కార్యక్రమం

### మానవ హక్కులు : డిప్లొమా (DHR)

### STUDY PAPER GUIDE LINES

### అధ్యయన పత్రం

### నియమ నిబంధనలు

**ఉద్దేశం:**

మానవ హక్కులు డిప్లొమా కార్యక్రమంలో చేరిన విద్యార్థుల్లో హక్కుల పట్ల మరింత అవగాహన, విశ్లేషణా సామర్థ్యం, సామాజిక దృక్పథం పెంపొందించేందుకు ఉద్దేశించిన ఒక అధ్యయన పత్రం 'ప్రాజెక్ట్ రిపోర్టు'ను సిలబస్ లో భాగంగా ప్రవేశపెట్టడం జరిగింది. దీనివల్ల విద్యార్థులకు మానవ హక్కులపై సమగ్ర అవగాహనతో పాటు పరిశోధనా సామర్థ్యం, శాస్త్రీయ దృక్పథం ఏర్పడుతుంది.

**నిబంధనలు**

1. ఈ అధ్యయన పత్రం మానవ హక్కుల అభివృద్ధి, పరిరక్షణ, స్థితిగతులపై గానీ, మానవ హక్కుల కోసం కృషి చేస్తున్న వ్యక్తులు, సంఘాలు, సంస్థలు, చట్టాలు, శాసనాలపై గానీ, మానవ హక్కులకు విఘాతం కలిగిస్తోన్న అంశాలపై గానీ వుండవచ్చు.

2. ఈ అధ్యయన పత్రానికి 100 మార్కులుంటాయి. ఇది మీ విద్యా కార్యక్రమంలో ఒక తప్పనిసరి కోర్సు. దీనిని మానవ హక్కులు డిప్లొమా కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి విధిగా పూర్తి చేయాలి.

3. ప్రాజెక్టు రిపోర్టు సర్వే ఆధారంగాగానీ, దత్తాంశ సేకరణ ఆధారంగాగానీ, వ్యక్తి అధ్యయనం లేదా కేస్ స్టడీగాగాని, విషయ విశ్లేషణ (Content Analysis) రూపంలోగానీ వుండాలి.

4. ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయడంలో మీకు మార్గనిర్దేశం చేసేందుకు మీరే ఒక సూపర్ వైజర్ ని ఎంపిక చేసుకోవాలి. మీకు ఎవరూ అందుబాటులో లేనప్పుడు మేమే మీకు సూపర్వైజర్ ను కేటాయిస్తాం.

   మీకు మార్గనిర్దేశం చేసే సూపర్వైజర్ మానవ హక్కుల డిప్లొమాతో సంబంధం వున్న కౌన్సిలర్ గానీ లేదా డా|| బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సామాజికశాస్త్రాల విభాగానికి చెందిన అధ్యాపకులుగానీ లేదా ఏదైనా విశ్వవిద్యాలయంలో సామాజిక శాస్త్ర విభాగపు అధ్యాపకుడై వుండాలి లేదా ఏదైనా విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్ డిగ్రీ పొంది వుండి, మానవ హక్కుల ఉద్యమంతో కనీసం పది సంవత్సరాలు సంబంధం కలిగి ఉండాలి. సూపర్వైజర్ పేరును మీరు ముందుగా విశ్వవిద్యాలయానికి పంపి ఆమోదం పొందాలి.

5. మీరు ఎంపిక చేసుకున్న ప్రాజెక్టు రిపోర్టుకు సంబంధించిన ప్రతిపాదనలతో పాటు సూపర్వైజర్ పేరు, బయోడేటాతో అతని అంగీకారపత్రం జతచేసి కో ఆర్డినేటర్, మానవ హక్కుల విద్యా కార్యక్రమం, సమాజ శాస్త్ర విభాగం, డా|| బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్-33 అనే చిరునామాకు పంపి అనుమతి పొందాలి.

6. మీ ప్రతిపాదనలను ప్రొఫార్మా ప్రకారం విశ్వవిద్యాలయానికి పంపించాలి. మీ ప్రతిపాదన టైప్ / డి.టి.పి. లో ఐదు పేజీలు మించకుండా రాసి రెండు పంపించాలి. దానికి అనుబంధం- II లో ఇచ్చిన పత్రం మూడు కాపీలు జత చేయాలి. అనుబంధం -III లో ఇచ్చిన Format ప్రకారం ప్రతిపాదన (synopsis) ఖచ్చితంగా వుండాలి.

7. మీ ప్రతిపాదనలు మాకు చేరిన రెండు వారాల్లో మీకు అనుమతి పత్రం జారీ చేయడం జరుగుతుంది. ఆ తరువాత మీరు రిపోర్టు తయారు చేసుకోవచ్చు.

8. మీ అధ్యయన పత్రం 50 నుంచి 100 పేజీల మధ్య వుండాలి. అనుబంధం-III లో ఇచ్చినట్లుగా పరిచయం, అధ్యయన ఆవశ్యకత, ఉద్దేశ్యాలు, లక్ష్యాలు, అధ్యయన పరిధి, పరిశోధనా పద్ధతి, దత్తాంశ సేకరణ, అధ్యయన కాలం, అధ్యయన ప్రణాళిక విభాగాలు కలిగి ఉండాలి. ప్రాజెక్టు రిపోర్టు సరళమైన వ్యవహారిక తెలుగులోనే రాయాలి. A4 సైజు పేజీలో బాండ్ పేపర్లో డబుల్ స్పేస్లో కంపోజ్ చేయాలి.

9. అధ్యయన పత్రంతో పాటు ఈ క్రింది పత్రాలను కూడా జతచేయాలి.
- మీ ప్రతిపాదనల (synopsis) ను ఆమోదిస్తూ విశ్వవిద్యాలయం పంపిన సర్టిఫికేట్ (అనుబంధం).
- మీ సూపర్ వైజర్ నుంచి మీరు అతని మార్గనిర్దేశంలో పనిచేసినట్లు తెలిపే పత్రం (అనుబంధం-I).

మీరు సమర్పించిన ప్రాజెక్టు రిపోర్టు మీరు స్వయంగా తయారు చేసిందని, కాపీ కాదని, ఇంతకుముందు మీరు గానీ, మరెవరుగానీ ఎక్కడా సమర్పించలేదని ఒక హామీ పత్రం (అనుబంధం - IV).

ఈ సర్టిఫికేట్లు ముందు భాగంలో జతచేసిన ప్రాజెక్టు రిపోర్టులు 2(రెండు) సెట్లు బైండ్ చేసి, మీ సంతకం, మీ సూపర్వైజర్ సంతకంతో మీ స్టడీ సెంటర్లో సమర్పించాలి.

9. మీ అధ్యయన పత్రాన్ని మీ సూపర్వైజర్ కాకుండా మరో అధ్యాపకుడిచే మూల్యాంకనం చేయించి మీకు మార్కులు కేటాయించడం జరుగుతుంది.

10. మీ సౌలభ్యం కోసం అనుబంధం - V లో కొన్ని అంశాలు ఇవ్వడం జరిగింది. వాటిలో నుంచి మీరు మీ అధ్యయన అంశాన్ని ఎన్నుకోవచ్చు.

**గుర్తుంచుకోవలసిన తేదీలు**

**1. మీ ప్రతిపాదనలు (Supervisor/Synopsis) మాకు 15.03.2026 లోగా అందాలి. .**

**2. మీ ప్రతిపాదనలు (Synopsis / Name of Supervisor) ఆమోదం పొందితే మీకు 30.03.2026 లోగా తెలియజేస్తాం. ఆమోదం పొందనట్లయితే కారణాలను కూడా అదే తేదీలోపు తెలియజేస్తాం. ప్రత్యామ్నాయాలు సూచిస్తాం.**

**3. అధ్యయన పత్రాలు పూర్తి చేసి మీ అధ్యయన కేంద్రం (Study Centre) లో 31.05.2026 లోగా అందజేయాలి.**

**డా॥ గుంటి రవిందర్**

**కార్యక్రమ సమన్వయకర్త**

**మానవ హక్కుల విద్యా కార్యక్రమం**

**డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం,**

**జూబ్లిహిల్స్, హైదరాబాద్- 33**